W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

14-1-2026



02

## మహా పత్రిక ఓ శక్తిగా ఎదగాలి

ప్రజా సమస్యలను ఎత్తిచూపి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంతో పాటు వాటి పరిష్కారానికి కీలకపాత్ర పోషిస్తున్న "మహా పత్రిక" రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చెందాలని పలువురు ఆలయ అర్చకులు దీవించారు.



08

## ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

అశ్వారావుపేట కాంగ్రెసు పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మన సాంప్రదాయాలు-సంస్కృతిని చాటి చెప్పేలా మంగళవారం అశ్వారావుపేట శ్రీ శ్రీ కళ్యాణ మండపం గ్రౌండ్‌లో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



04

## సంక్రాంతి వేళ వెలుగుతో శోభ

ప్రజా పాలనలో సంక్రాంతి సంబరాల వేళ మండల కేంద్రంలో వెలుగుతో శోభను సంతరించుకోబోతుందని రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు.

# మళ్ళీ బీఆర్ఎస్‌కు వాత తప్పదు

### ఒళ్లంతా విషం నింపుకొని ఎగిసిపడుతున్నారు

### అప్పటి 'ప్రభువుల'కు ప్రజలే బుద్ధి చెబుతారు

### మునిసిపల్ ఎన్నికల్లోనూ అదే రిపీట్

### సర్పంచ్ సన్మానసభల్లో మంత్రి పొంగులేటి



అసెంబ్లీ, పార్లమెంట్, పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే కర్రుకాల్చి వాత పెట్టినా గత పాలకులకు ఇంకా జ్ఞానం లేదని ఒళ్లంతా విషం నింపుకొని రోడ్ల మీద కారుకూతలు కూస్తున్న ఆనాటి 'ప్రభువుల'కు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నాలుగోసారి వాత తప్పదని తెలం గాణ రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అశ్వారా వుపేటలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే జారే ఆదినారా యణ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ మద్దతు దారులైన 60 మంది సర్పంచుల సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

భద్రాద్రి బ్యూరో,
అశ్వారావుపేట, సత్తుపల్లి, మహా



11



# మహా పత్రిక ఓ శక్తిగా ఎదగాలి

## దినదిన అభివృద్ధి చెందాలి

ప్రజల గళాన్ని అధికార యంత్రాంగానికి చేరవేసే వేదికగా "మహా పత్రిక" కొనసాగాలి

ప్రజల సమస్యల పరిష్కారానికి మీడియా సహకారం ఎంతో అవసరం

### ఆలయాల్లో ఘనంగా "మహా" క్యాలెండర్‌ల ఆవిష్కరణ









ప్రజా సమస్యలను ఎత్తిచూపి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంతో పాటు వాటి పరిష్కారానికి కీలకపాత్ర పోషిస్తున్న "మహా పత్రిక" రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చెందాలని పలువురు ఆలయ అర్చకులు దీవించారు. దమ్మున్న వార్తల వేదిక మహా తెలుగు దినపత్రిక యాజమాన్యం ముద్రించిన క్యాలెండర్ల ఆవిష్కరణల కార్యక్రమం మంగళవారం దేవత మూర్తుల ఆశీస్సులతో శ్రీ దాసాంజనేయ స్వామి, శ్రీ భవాని ఆలయం, శ్రీ దత్త సాయి మారుతి దాన్య మందిరం, త్రిమాత దేవాలయంలోని ఘనంగా జరిగింది.. ఈ సందర్భంగా పలువురు ఆలయ పూజారులు మాట్లాడుతూ "మహా దినపత్రిక" దినదిన అభివృద్ధి చందాలని పేర్కొన్నారు. ప్రజల గళాన్ని అధికార యంత్రాంగానికి చేరవేసే వేదికగా మహా పత్రిక కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి మీడియా సహకారం ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. నిజాయి తీగల వార్తా ప్రచారం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావచ్చని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నిస్పాక్షికంగా వెలుగులోకి తీసుకురావడంలో పత్రికల పాత్ర మరింత బలపడాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమాజ హితం కోసం అంకితభావంతో పని చేస్తున్న మహా జర్నలిస్టుల సేవలు ప్రశంసనీయమని వారు పేర్కొన్నారు. మహా పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆలయ ఈవో శేషయ్య, దాసాంజనేయ స్వామి ఆలయ అర్చకులు కొండపాక సత్యనారాయణ, భవాని ఆలయ అర్చకులు రవీంద్ర చారి, మహా పత్రిక బ్యూరో ప్రభాకర్ రెడ్డి ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి బ్యూరో, మహా









# అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు

## అశ్వారావుపేట మున్సిపాలిటీలో రూ.15 కోట్ల అభివృద్ధి పనులకు ఘనంగా భూమిపూజ

### రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**అశ్వారావుపేట, మహా :** అశ్వారావుపేట మున్సిపాలిటీలో పట్టణ అభివృద్ధిని మరింత వేగవంతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. అశ్వారావుపేట మున్సిపాలిటీలో రూ.15 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఘనంగా భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామ సహాయం రఘురామిరెడ్డి, అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భూమిపూజ అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తోందన్నారు. పట్టణాలు, గ్రామాలు అన్న తేడా లేకుండా అన్ని ప్రాంతాలకు సమానంగా నిధులు కేటాయిస్తూ మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు.

#### మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం

అశ్వారావుపేట మున్సిపాలిటీలో చేపట్టనున్న అభివృద్ధి పనుల ద్వారా అంతర్గత రహదారుల విస్తరణ, సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ, తాగునీటి సరఫరా మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, పార్కుల అభివృద్ధి వంటి పలు కీలక పనులు చేపడతామని మంత్రి వివరించారు. ఈ పనులు పూర్తయితే ప్రజలకు మరింత సౌకర్యవంతమైన జీవనం లభిస్తుందని పేర్కొన్నారు.

#### సమన్వయంతో అభివృద్ధి: ఎంపీ రామ సహాయం

ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామ సహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ, కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. అశ్వారావుపేట ప్రాంతానికి అవసరమైన అదనపు నిధులు, అభివృద్ధి పథకాలు తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే అభివృద్ధి పనులే ప్రభుత్వ విజయానికి కొలమానం అని అన్నారు.



#### ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్నాం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ అభివృద్ధికి గతంలో ఎన్నడూ లేనంతగా నిధులు మంజూరు చేయించామని తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం, అశ్వారావుపేట మండల అధ్యక్షుడు తుమ్మ రాంబాబు, కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ బాబు, బత్తుల అంజి, బొజ్జ నాయక్, పరుష వెంకట్, కోల లక్ష్మీనారాయణ, ప్రమోద్, రమేష్ సిన్నంశెట్టి సత్యనారాయణ, మిండ హరిబాబు, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, సంబంధిత శాఖల అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత, స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

#### అధికార పార్టీ సర్పంచ్‌లకు ఘన సన్మానం

ఈ సందర్భంగా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన అధికార పార్టీ సర్పంచ్‌లను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణలు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుని గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పని చేయాలని సూచించారు.



## నిరుద్యోగులకు ఉచిత శిక్షణ ఉపాధి



**భద్రాద్రి బ్యూరో, మహా:** జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో పలు రంగాల్లో ఉచిత శిక్షణను అందించి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ కే వెంకట రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుండి 35 సం.లు కలిగిన యువతీ యువకులు ఈ ఉచిత శిక్షణకు అర్హులన్నారు. సర్వేయర్, కన్‌స్ట్రక్షన్, ఎలక్ట్రీషన్, ప్లంబర్ జనరల్, పెయింటర్, డెకరేటర్ వంటి వాటిపై 90 రోజుల పాటు శిక్షణను అందించి నూటికి నూరు శాతం ఉపాధి కల్పిస్తామన్నారు. సర్వేయర్కు ఇంటర్ పాస్, ఐటిఐ పాసై ఉండాలని, కన్‌స్ట్రక్షన్, ఎలక్ట్రీషన్కు పదో తరగతి ఆ పైన, మిగతా వాటికి 7వ తరగతి ఆ పై చదువులున్న వారు అర్హులని తెలిపారు. శిక్షణా కాలంలో ఉచిత యూనిఫాం, షూ, హెల్మెట్, స్టేషనరీ ఇస్తారని, శిక్షణ అనంతరం న్యాక్ సర్టిఫికెట్ ఇస్తారని ఉచిత భోజనంతో పాటు హాస్టల్ సదుపాయం ఉంటుందని చెప్పారు. అదే విధంగా గల్ఫ్ దేశాల్లో ఉద్యోగాలు చేసుకునేందుకు కూడా అవకాశం ఉంటుందన్నారు. శిక్షణా కాలంలో స్పోకెన్ ఇంగ్లీష్, సాఫ్ట్ స్కిల్స్, కంప్యూటర్ ట్రైనింగ్ కూడా ఇస్తారని, పూర్తి వివరాల కోసం యూత్ ట్రైనింగ్ సెంటర్ కొత్తగూడెం రోడ్, సుదిమళ్ల ఇల్లెందు, 9849248650, 98074674319 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఆసక్తి గల వారు ఈనెల 19 తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరగవు



**భద్రాద్రి బ్యూరో, మహా:** వాహనదారులు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరగవని ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకొని డ్రైవింగ్ చేయాలని ఏఅబశ్రీశ్రీసిఅబశ్రీశ్రీఎంఅబశ్రీశ్రీఓ ఎం.ఉష అన్నారు. సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు జాతీయ రహదారి భద్రతా వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఅబశ్రీశ్రీసిఅబశ్రీశ్రీఎంఅబశ్రీశ్రీఓ ఎం.ఉష హాజరై సింగరేణి ప్రధాన ఆసుపత్రిలోని ఉద్యోగులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగులందరూ రహదారి భద్రతా నియమాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రహదారులపై ప్రయాణించే డ్రైవింగ్ చేసే సమయంలో తీసుకోనవలసిన చర్యలపై అవగాహన ముఖ్యమన్నారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, కారులో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి అస్సలు వాహనం నడపకూడదని, డ్రైవింగ్ చేసే సమయంలో మొబైల్ ఫోన్‌లను ఉపయోగించకూడదని, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించి ప్రాణాలను కాపాడుకోవచ్చని మీ భద్రతే మీ కుటుంబ భద్రత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ డి.లలిత, వెల్ఫేర్ ఆఫీసర్ ఎంఅబశ్రీశ్రీడి.ఖలీల్ అహ్మద్, సూపరింటెండెంట్ లు, డాక్టర్లు, మెయిన్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాలకు తరలిరండి




**మహా, దుమ్ముగూడెం:** సీపీఐ శతాబ్ది భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ రావులపల్లి రవికుమార్ కోరారు. మంగళవారం లక్ష్మీనరం పార్టీ కార్యాలయంలో ఈ నెల 18న ఖమ్మంలో జరిగే బహిరంగ సభ వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీపీఐ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శతాబ్ది ఉత్సవాల ముగింపు నేపథ్యంలో పార్టీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పార్టీకి చెందిన అగ్రనాయకులతో పాటు, 40 దేశాలకు చెందిన కమ్యూనిస్టు ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ సిపిఐ మండల కార్యదర్శి బొల్లుజు వేణు, సహాయ కార్యదర్శి తాటిపూడి రమేష్, సీనియర్ నాయకులు నోముల రామిరెడ్డి నరసాపురం సర్పంచ్ కుంజ కనకరత్నం పాల్గొన్నారు.

మహా పత్రిక

# సంక్రాంతి వేళ వెలుగుతో శోభ

- అభివృద్ధి, సంక్షేమమే ప్రజా పాలన ధ్యేయం
- పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 70 శాతం పట్టం కట్టారు...
- యంపిటీసీ లలో అదే జోరు చూపించండి
- సెంట్రల్ లైటింగ్ ప్రారంభోత్సవంలో మంత్రి పొంగులేటి



**దమ్మపేట,మహా:** ప్రజా పాలనలో సంక్రాంతి సంబరాల వేళ మండల కేంద్రంలో వెలుగుతో శోభను సంతరించుకో బోతుందని రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజల నమ్మకమే కాంగ్రెస్ ప్రభుత్వానికి అసలైన బలం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న వేళ,అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తూ ప్రతి పేదవాడికి అండగా నిలుస్తున్నామని పొంగులేటి స్పష్టం చేశారు. మండల కేంద్రం దమ్మపేటలో ఏర్పాటు చేసిన సెంట్రల్ డివైడర్, సెంట్రల్ లైటింగ్ ను ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ప్రభుత్వంపై ఉంచిన నమ్మకంతోనే రాష్ట్రవ్యాప్తంగా 69 నుంచి 70 శాతం మేర కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించారని మంత్రి గుర్తుచేశారు.దమ్మపేటలోనూ కాంగ్రెస్‌కు పట్టం కట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు,రానున్న ఎంపిటిసి ,మున్సిపల్ ఎన్నికల్లో ఇదే ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏ ఒక్క పేదవాడు ఆకలితో ఉండకూడదన్నదే ప్రభుత్వ సంకల్పమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐడీసీ చైర్మన్ మువ్వా విజయ బాబు,సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### మేడారంలో 200 ఏళ్ల వరకు చెక్కుచెదరని కట్టడాలు

**ఈ నెల 28 నుంచి 31 వరకు జరిగే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర కోసం ప్రభుత్వం కనీవినీ ఎరుగని రీతిలో భారీ ఏర్పాట్లు చేస్తోందని మంత్రి పొంగులేటి వెల్లడించారు. భవిష్యత్ తరాల కోసం, కాకతీయుల కాలం నాటి రాతి కట్టడాల తరహాలో, సుమారు 200 ఏళ్ల వరకు చెక్కుచెదరని విధంగా నూతన నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం రానున్నారని, 19న అక్కడ పూర్తయిన అభివృద్ధి పనులను అధికారికంగా ప్రారంభిస్తారని వివరించారు, మేడారం అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాశ్వత కట్టడాలను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు.**

## 28 న కోదండరామ్ పర్యటనను విజయవంతం చేయండి



**నేలకొండపల్లి, జనవరి 13 మహా:** ఈ నెల 28 న తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ కోదండరామ్ పర్యటన ను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఎన్నికల ముందు ఉద్యమకారుల పై చూపిన శ్రద్ద ప్రస్తుతం చూడకపోవటం దారుణం అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని క్షేత్ర స్థాయిలో ఉద్యమాలకు శ్రీకారం చుడుతున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగానే ఈ నెల 28 న నేలకొండపల్లి లో టీజెఎస్ జిల్లా జనరల్ బాడీ. సమావేశం ను నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశం కు కోదండరామ్ తో పాటు, రాష్ట్ర నాయకులు హజరవుతున్నట్లు తెలిపారు. నూతన కమిటీలు ఏర్పాటు చేయటం తో పాటు, భవిష్యత్ కార్యాచరణ ను ప్రకటిస్తారని తెలిపారు. కావునా కార్యకర్తలు, ఉద్యమకారులు సకాలంలో హజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, రాజేందర్నాయక్, తీగ రాములు, వెంకటేశ్వరరావు, బెల్లంకొండ నాగేశ్వరరావు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పరశురాం పరివార్ హిందూ సంస్థ వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు





**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపహాడ్ మండల పరిధిలోని గాంధీనగర్ శ్రీ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద పరశురాం పరివార్ హిందూ సంస్థ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సర్పంచ్ శివరాం నాయక్ గారు ఉప సర్పంచ్ రమేష్ గారు పాల్గొని ముగ్గుల పోటీల గురించి, సంక్రాంతి పండుగ మరియు పరశు రాం పరివార్ చేసే కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పరశురాం పరివార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్ గారు మాట్లాడుతూ సంస్థ స్థాపించినప్పటి నుండి మంచి మంచి కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తున్నామని, మునుముందు కూడా మంచి మంచి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తామని చెప్పడం జరిగింది, ఈ ముగ్గుల పోటీలలో 80 మంది పైగా పాల్గొన్నారు, వారిలో మొదటి, రెండవ, మూడవ బహుమతులతో పాటు పార్టిసిపేషన్ బహుమతులు కూడా ఇవ్వడం జరిగింది. పరుశురాం పరివార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్, జిల్లా కార్యదర్శి కరకు ప్రసాద్, జనసేన పార్టీ కసన అంకబాబు, శ్రీ గాయత్రి జ్యోతిష కేంద్రం దేవులపల్లి సాయి కిరణ్ శర్మ గారు, ఆలయ అర్చకులు వెల్ది శివ సాయి శర్మగారు, వీరాంజనేయులు, శ్రీనివాసరావు, జడ్జిలు శుభశ్రీ (అడ్వకేట్), ప్రభవతీ, పరశు రాం పరివార్ సభ్యులు హనుమంతు, భవానీ, శ్యామల, ప్రమీల, జయ, ఇందు, నాగలక్ష్మి, నాగ దేవి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవాలి



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవడంతో పాటు వారి పిల్లలకి ఉద్యోగాలు ఇవ్వాలని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు అభ్యుదయ కళాసేవ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ 1969 సీనియర్ ఉద్యమకారుడు అయిన వలి బాబా వ్యాధిగ్రస్తుడై మంచం పట్టగా ఆయనను మంగళవారం ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకులు గొల్లపల్లి దయానంద్ బృందం పరామర్శించి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మద్దెల శివకుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలను తెలంగాణ ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకొని వారి రుణాన్ని తీర్చుకోవాలన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ఎందరో త్యాగధనులు తమ అమూల్యమైన సమయాన్ని జీవితాలను ఫణంగా పెట్టి లాఠీ దెబ్బలు తిని జైళ్లలో మగ్గి ధర్నాలు చేసి తమ జీవితాలను అంకితం చేసినట్లుగా పేర్కొన్నారు.ఈ ఓదార్పు ఆదరణ కార్యక్రమంలో ఆచార్య డాక్టర్ మద్దెల శివ కుమార్, జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకులు గొల్లపల్లి దయానందరావు, ఉద్యమకారులు వలీ బాబా కుటుంబ సభ్యులు, గాంధీ పతం చారిటబుల్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు చింతలచెరువు గిరీశం, సింగరేణి ట్రేడ్ యూనియన్ నాయకులు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



## పురాతన వస్తువులను పరిశీలించిన ఏడీ

**నేలకొండపల్లి, మహా :** స్థానిక బౌద్ధక్షేత్రం వద్ద జరుగుతున్న పనులలో భాగంగా లభించిన అతి పురాతన వస్తువులను పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డి.బుజ్జి మంగళవారం పరిశీలించారు. ఇటీవల బయటపడ్డ వస్తువులను పరిశీలించారు. వీటి యెక్క విశిష్టత గురించి సంబంధిత అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు....బౌద్ధక్షేత్రం వద్ద జరుగుతున్న పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇక్కడ బయటపడ్డ వస్తువులను భద్రపరుస్తున్నట్లు పేర్కొన్నారు.

## 'ఆరైవ్ అలైవ్ ' రోడ్డు భద్రతపై అవగాహన

**మహా, దుమ్ముగూడెం:** మండలంలోని దుమ్ముగూడెం గ్రామంలో మంగళవారం'ఆరైవ్ అలైవ్ 'రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై కిన్నెర రాజశేఖర్ ఆధ్వర్యంలోరోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామ స్థాయిలో ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ తప్పనిసరి వాడకం, సీట్ బెల్ట్ ప్రాముఖ్యత, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు.గ్రామానికి చెందిన రోడ్డు ప్రమాద బాధితులు, వారి కుటుంబ సభ్యులు తమ అనుభవాలను పంచుకొని, ప్రమాదాల తీవ్రతను ప్రజలకు వివరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం సర్పంచ్ పెద్ది చిన్నక్క, ఉప సర్పంచ్ బైరెడ్డి సతీష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలి

**మహా,దుమ్ముగూడెం:** ఏజెన్సీలోని యువత ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలని అక్షర శత పెంచే విధంగా తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలని డాక్టర్ శ్యామల సోమరాజు దొర అన్నారు.మంగళవారం మండల పరిధిలోని దబ్బనుతుల యూత్ ఐకాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా చైతన్య సదస్సు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులలో సృజనాత్మకత విద్యా ప్రమాణాలు పెరిగే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని యువత జీవితంలో ఒక లక్ష్యం ఏర్పరిచి రాణించాలని, చెడు వ్యసనాలకు బానిస కాకూడదని ఆయన సూచించారు. విద్య చైతన్య సదస్సు నిర్వహించడానికి కోయి నర్సాపురం గ్రామం స్ఫూర్తిదాయకమని ఇటువంటి కార్యక్రమాలకి నా వంతు కృషి మీకు ఎల్లప్పుడూ ఉంటుందని అందరూ కూడా చదువులో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సోశీదే నరసింహారావు, నరసింహారావు, రమేష్, గౌరవ అతిథులు ముద్దరాజు, రామకృష్ణ ,బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్యామల రవి వర్మ, హెచ్ఎం సౌందర్య, ఉపాధ్యాయుడు బాబురావు, రాజు, సీతమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్లలా అమలు చేస్తున్నాం
- మేడారంలో మరో 200 సంవత్సరాలు నిలిచేలా రాతి నిర్మాణాలతో అభివృద్ధి పనులు
- అశ్వారావుపేటలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**భద్రాద్రి బ్యూరో, మహా:** ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రెండు కళ్లలా భావిస్తూ ప్రజా ప్రభుత్వం సమన్వయంతో అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్‌లతో కలిసి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో నగరాభివృద్ధి నిధుల ద్వారా రూ.1 కోటి 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న మున్సిపల్ మార్కెట్ భవనం, పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా నగరాభివృద్ధి నిధుల ద్వారా రూ.7 కోట్ల వ్యయంతో మంజూరైన అశ్వారావుపేట మున్సిపాలిటీ కార్యాలయ భవన నిర్మాణానికి కూడా ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం దమ్మపేట గ్రామంలో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రతి పేదవాడికి అండగా నిలుస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నిబద్ధతతో అమలు చేస్తోందన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను సమాన ప్రాధాన్యతతో అమలు చేస్తూ ప్రజలకు ప్రత్యక్ష లబ్ధి చేకూరుస్తున్నట్లు తెలిపారు. సమ్మక్క--సారలమ్మ మహాజాతర ఈ నెల 28, 29, 30, 31 తేదీలలో నాలుగు రోజుల పాటు నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఇది ఆదివాసీల అతిపెద్ద ఆధ్యాత్మిక జాతరగా మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకునేందుకు మేడారానికి తరలివచ్చే మహోత్సవమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా, కాకతీయుల కాలం నాటి నిర్మాణ శైలిని తలపించేలా రాతి నిర్మాణ పద్ధతిలో మరో 200 సంవత్సరాలు నిలిచే విధంగా మేడారం సమ్మక్క--సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు.

### సీఎం రేవంత్ రెడ్డి రాక...

ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం పర్యటనకు రానున్నారని 19న మేడారం పునరుద్ధరణ, అభివృద్ధి పనులను అధికారికంగా ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. గత రెండు సంవత్సరాల కాలంలో ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చుతూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుందని మంత్రి తెలిపారు. దాని ఫలితంగానే ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 70 శాతం స్థానాల్లో ప్రజలు ప్రజా ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారని పేర్కొన్నారు. ఇదే విశ్వాసంతో రానున్న ఎన్నికలలో కూడా ప్రజలు ప్రజా ప్రభుత్వానికే మద్దతు ఇస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటమిని జీర్ణించుకోలేక పిచ్చి ప్రేలాపనలు

**సత్తుపల్లి,జనవరి 13: మహా:** పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన బీఆర్ఎస్ నేతలు, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా తీరు మార్చుకోకుండా పిచ్చి కుక్కల్లా మాట్లాడుతున్నారని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం సత్తుపల్లిలోని రాణి సెలబ్రేషన్స్ కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అధ్యక్షతన జరిగిన 81 మంది సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం, సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గతంలో ఎన్నికల ఫలితాలను సెమీఫైనల్స్‌గా అభివర్ణించిన మాజీ మంత్రులపై పొంగులేటి నిప్పులు చెరిగారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 69 శాతం సీట్లు గెలిచి కాంగ్రెస్ తన జైత్రయాత్రను చాటింది. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఇది 80 శాతానికి మించినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తామన్న హెచ్చరికలు ప్రజల ముందు సాగవు. గతంలో అశాస్త్రీయంగా చేసిన జిల్లాల విభజనను సరిచేసి, శాస్త్రీయంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. రక్తాన్ని చెమటగా మార్చి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తను పొట్టలో పెట్టుకుని కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఈ విజయానికి నాంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, మండల పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు



## గులాబీ నేతలకు మైండ్ బ్లాక్ అయ్యింది

**ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మొన్నటి పంచాయతీ ఎన్నికల ఫలితాలు చూశాక బీఆర్ఎస్ నాయకులకు మైండ్ బ్లాక్ అయ్యింది. ఓటమిని జీర్ణించుకోలేక నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. రోడ్డు మీద పిచ్చి కుక్క కరిస్తే ఎలా పిచ్చెక్కినట్లు వాగుతారో.. అదే పద్ధతిలో గత పదేళ్లు పాలించిన వారు బ్లఫ్ చేస్తున్నారు. 10 మంది సర్పంచులను గెలిపించుకుని, కార్యకర్తలందరినీ నిలబెట్టి మేమే గెలిచామని చెప్పుకోవడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు.**



## ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో అచ్చుతాపురంలో వాలీబాల్ పోటీలు

**మహా దుమ్ముగూడెం:** మండల పరిధిలోని అచ్యుతపురం గ్రామంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సోయం నవీన్ కుమార్ మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్ను మంగళవారం ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏటిఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరు జయబాబు ,ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు గ్రహీత ఏజే ప్రభాకర్ పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పుడున్న పరిస్థితుల్లో పర్యావరణ విధ్వంసం అవుతున్న తరుణంలో క్రీడలు అనేవి చాలా ముఖ్యమైనవని క్రీడలతో మానసిక ఉల్లాసం శారీరిక దృఢత్వం పెరిగి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.యువత చెడు వ్యసనాలకు దూరమవ్వకుండా చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైజాగ్ స్టీల్ ప్లాంట్ రిటైర్డ్ ఉద్యోగి రామకృష్ణ ఏటిఏ నాయకులు సోయం కృష్ణ గట్టుపల్లి ప్రసాద్ శేషగిరిరావు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షుడు కామరాజు సర్పంచ్ రవి తదితరులు పాల్గొన్నారు.



# పార పట్టిన సర్పంచ్ మత్రు

## దుబ్బతండాలో ముమ్మరంగ పారిశుధ్య పనులు

**కారేపల్లి, మహా :** దుబ్బతండా గ్రామపంచాయతీలో సర్పంచ్ అంగోత్ మత్రు ఆధ్వర్యంలో మంగళవారం ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టారు. దుబ్బ తండా, మేకలతండా గ్రామాలలో సైడ్ కాలువలలో పుడిక తీయుట, రహదారికి ఇరువైపుల చెత్త కుప్పలను తొలగింపును చేశారు. సర్పంచ్ మత్రు స్వ యంగా పార పట్టి పనులను నిర్వహించారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ నేతృత్వంలో దుబ్బతండా గ్రామపంచాయతీలోని సమస్యలను పరిష్కరించున్నట్లు తెలిపారు.



## కలకోడిమ సర్పంచ్ సుమతీ భాయి, భాస్కర్ రావు దంపతులను సన్మానించిన డాక్టర్ ఆర్చ బిషప్ తిమోతి



**తల్లాడ, మహా:** తల్లాడ మండలంలోని కలకోడిమ గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచ్ తాతా సుమతి బాయి, మాజీ జడ్పిటిసి, సీనియర్ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు తాతా భాస్కర్ రావు దంపతులను ఆర్చ బిషప్ డాక్టర్ దారెల్లి తిమోతి, ఇందిరా దంపతులు బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేకంగా స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపి శాలువాలు, పూలమాలతో సన్మానించి సత్కరించారు. తిమోతి దంపతులు సుదీర్ఘ కాలం పాటు ఆ గ్రామంలో పాస్టర్ గా బోధన చేస్తూ గ్రామస్తులతో కలివిడిగా ఉండేవాడు. ఈ నేపథ్యంలో నూతనంగా వారు సర్పంచిగా విజయం సాధించడంతో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి చేయాలని వారు ఆకాంక్షించారు. వారు కూడా బిషప్ దంపతులకు స్వీట్లు తినిపించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మనుబోలు సుబ్బారావు, వార్డు సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## నాగేశ్వరావు గెలుపు పట్ల మొక్కులు

**తల్లాడ ,జనవరి 12,( మహా):** తల్లాడ సర్పంచ్ గా పెరిక నాగేశ్వరరావు(చిన్నబ్బాయి) విజయం సాధించడం పట్ల తల్లాడ వాలీబాల్ స్టేట్ ప్లేయర్ మొక్కా సైదులు, పుష్పావతి దంపతులు మొక్కులు చెల్లించుకున్నారు. బుధవారం తల్లాడలోని శివాలయంలో నూటొక్క కొబ్బరికాయ కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారితోపాటు సర్పంచ్ నాగేశ్వరరావు, సుభద్ర దంపతులు తొలుత ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అందరూ కలిసి కుటుంబ సమేతంగా స్వామివారికి పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం మొక్క సైదులు మాట్లాడుతూ సర్పంచిగా గెలిస్తే ముక్కు చెల్లించుకుంటానని అనుకున్నానని, దాని ప్రకారం విజయం సాధించడంతో మొక్కు తీర్చుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.లి





# క్రమశిక్షణతో ప్రమాదాలకు చెక్

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

**భద్రాద్రి బ్యూరో, మహా:** ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణతో రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. మంగళవారం సుజాతనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఎరైవ్ – ఎలైవ్ కార్యక్రమం ప్రారంభోత్సవంలో ఎస్పీ పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు రవాణా ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం కోసం ఏర్పాటు చేసిన వినూత్న కార్యక్రమమే "ఎరైవ్ – ఎలైవ్ 2026" అని అన్నారు. హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. రోడ్డుపై విధులలో పోలీసులు ఉన్నా లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని కోరారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు. అనంతరం సుజాతనగర్ పరిధిలో రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబ సభ్యులు వారి ప్రస్తుత పరిస్థితిని అక్కడ పాల్గొన్న ప్రజలకు వివరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు రోడ్డు భద్రతా నియమాల ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ట్రైనీ ఆర్డీఓ మురళి, జిల్లా రవాణాధికారి భూషితా రెడ్డి, ఆర్టీసి డిఎం రాజ్యలక్ష్మి, ఎంఆర్ఓ కృష్ణ, మోటారు వాహనాల అధికారులు వెంకట రమణ, వెంకట పుల్లయ్య, వైద్యారోగ్య శాఖ అధికారులు, సీఐలు ప్రతాప్, శ్రీలక్ష్మి, వెంకటేశ్వర్లు, సుజాతనగర్ ఎస్సై రమాదేవి, ఎస్సైలు రమణారెడ్డి, ప్రవీణ్, రవి, సుజాతనగర్ మండల పరిసర ప్రాంతాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జెండా పండుగను విజయవంతం చేద్దాం

**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలంలో ఈనెల 26న కాంగ్రెస్ పతాకాన్ని ఇంటింకి ఎగరవేసి పండుగను జరుపుకుందామని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ ఎస్సీ సెల్ ఇంచార్జీ దర్జీ చెన్నారావు అన్నారు. మంగళవారం కారేపల్లిలోని పార్టీ కార్యాలయంలో సింగరేణి మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్ అధ్యక్షతన ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈసమావేశంలో చెన్నారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందేలా చేయటానికి గడపగడపకు ప్రచారం చేయాలన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకత్వం సమిష్టిగా పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.



ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కందుల శ్రీనివాసరావు, చింతనిప్పు మాధవరావు, శ్రీలత, ఎండీ.కైజర్, మొగలి నాగరాజు, అడ్డగోడ ఐలయ్య, కడియాల సుధాకర్, వాంకుడోత్ గోపాల్, ఆదెర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.



## వైరా క్రాంతి కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**వైరా, మహా:** ఠాగూర్ విద్యా సంస్థలైన శ్రీ క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థుల కు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని మహిళలు వేసే ముగ్గులు భారతదేశ ఔన్నత్యాన్ని సంస్కృతిని సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని, వాటికి కుల మత వర్ణ వర్గ బేధం ఉండదని అలా నిర్వహించుకునే పండుగ సంక్రాంతి పండుగ అని పేర్కొంటూ విద్యార్థులను అభినందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల కరెస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, ఎన్ఎస్ఎస్పిఓ లింగారావు, ప్రిన్సిపల్ కృష్ణారావు, నాగలక్ష్మి, మజీద్, వేణు, అధ్యాపకులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లవరం సర్పంచ్ కిరణ్‌ను సన్మానించిన మంత్రి పొంగులేటి



**తల్లాడ, మహా:** నూతన సర్పంచుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో భాగంగా తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామ సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ ను రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా కిరణ్ ను వారు శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్, తల్లాడ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదంలో కార్మికుడికి గాయాలు



**మహా దుమ్ముగూడెం:** విద్యుత్ ప్రమాదంలో కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్మికుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ సంఘటన సంబంధించిన స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. మండల పరిధిలోని చెరుపల్లి గ్రామానికి చెందిన కాక వెంకటేష్ కొత్తపల్లి గ్రామపంచాయతీ లో మల్టీపర్పస్ వర్కర్ గా విధులు నిర్వహిస్తున్నారు. రోజువారి లాగే విధులకు వెళ్లిన వెంకటేష్ చెరుపల్లి గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు కొరకు కరెంటు స్తంభం ఎక్కి వీధిలైట్లు ఏర్పాటు చేస్తుండగా విద్యుత్తు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు వెంటనే గమనించిన స్థానికులు అంబులెన్స్ సహాయంతో భద్రాచలం ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు ప్రస్తుతం వెంకటేష్ పరిస్థితి నిలకడగా ఉందని చర్మం భాగం కాలిందని ప్రమాదం ఏమీలేదని డాక్టర్ తెలిపారని కుటుంబ సభ్యులు అన్నారు.





# ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

## ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి





**అశ్వారావుపేట, మహా :** అశ్వారావుపేట కాంగ్రెసు పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మన సాంప్రదాయాలు--సంస్కృతిని చాటిచెప్పేలా మంగళవారం అశ్వారావుపేట శ్రీ శ్రీ కళ్యాణ మండపం గ్రౌండ్‌లో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారె ఆదినారాయణ సతీమణి రిబ్బన్ కత్తిరించి ముగ్గుల పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ ముగ్గుల పోటీలకు మహిళలు వందల సంఖ్యలో పాల్గొని రంగురంగుల రంగవల్లులతో ప్రాంగణాన్ని కళకళలాడించారు. సంప్రదాయ సంక్రాంతి అంశాలు, గ్రామీణ జీవన చిత్రణ, పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించేలా వేసిన ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, సీనియర్ నాయకులు జూపల్లి రమేష్, తుమ్మ రాంబాబు, చిన్నంశెట్టి సత్యనారాయణ, వేముల ప్రతాప్, మిండ హరి, కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పండుగలు మన సంస్కృతి: పొంగులేటి శ్రీనివాసరెడ్డి

సంక్రాంతి వంటి పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను తరతరాలకు అందించే మహత్తర అవకాశాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయ ముగ్గుల ద్వారా పండుగ ఆత్మను చాటిచెప్పడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు.

### మహిళల ప్రతిభకు ముగ్గుల పోటీలు వేదిక: జారె

మహిళల కళాత్మక ప్రతిభకు, సాంప్రదాయాల పరిరక్షణకు ఈ ముగ్గుల పోటీలు చక్కటి వేదికగా నిలిచాయని అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారె ఆదినారాయణ తెలిపారు. మన పండుగలతో పాటు సంప్రదాయాలను కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు.

మహా పత్రిక
ANN తెలుగు

# రేగులగూడెంలో బల్లాల వితరణ

**కారేపల్లి, మహా:** రేగులగూడెం గ్రామపంచాయతీలోని ప్రధాన కూడళ్లలో పిట్టల కార్తిక్ సిమెంట్ బల్లాలను వితరణ చేశారు. కార్తిక్ తన తల్లిదండ్రులు పిట్టల రామకృష్ణ-ఉపేంద్ర ల జ్ఞాపకార్థం అందించిన బల్లాలను మంగళవారం సర్పంచ్ ఈసం మోతీవీరస్వామి, వార్డు సభ్యుల చేతుల మీదిగా ప్రారం భించారు. ఈసంధర్బంగా సర్పంచ్ దాతను అభినందిం చారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈసం అరుణ, గ్రామపెద్దలు ఈసం భాస్కర్, తురక నారాయణ, కత్తి రాంప్రసాద్, గడ్డం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# పల్లెలో సంక్రాంతి సంబురాలు ప్రారంభం

**కారేపల్లి, మహా :** పల్లెలో సంక్రాంతి సంబురాలు ప్రారంభమైనాయి. పండుగకు పాఠశాలలకు సెలవు ఇవ్వటంతో పిల్లలు గాలి పటాలు ఎగరవేస్తూ కేరితలు కొడుతున్నారు. పండుగ నాడు కొత్త ముగ్గులు వేయాలని అతివలు కొత్త ముగ్గుల ప్రాక్టిస్, పిండివంటలు చేయటంలో నిమగ్నమైనారు. పల్లెలో అరిసెలు, సకినాలు, జంతికలు, కారపూస వంటి పిండి వంటలు ప్రతి ఇంట్లో చేయటం అనవాయితీ. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, గ్రామీణ క్రీడలు నిర్వహిస్తుండటంతో సందడిగా మారాయి.



# క్రమశిక్షణతో రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి






**బూర్గంపహాడ్ మహా:** రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన కార్యక్రమం అరెవ్ అలైవ్ 2026లి లో భాగంగా మంగళవారం నాడు బూర్గంపహాడ్ గ్రామపంచాయతీ నందు బూర్గంపహాడ్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారికి హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాధాన్యత, గోల్డెన్ అవర్ , డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించడం జరిగింది. రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని, రోడ్డుపై విధులలో పోలీసులు ఉన్నా,లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ,నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు,ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్,సెల్‌ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ ఉప సర్పంచ్, ఎస్ ఐ మేడ ప్రసాద్, ట్రైనీ ఎస్ ఐ,తదితరులు పాల్గొన్నారు



# పురావస్తు తవ్వకాల ప్రారంభం

**పినపాక, మహా:** పురావస్తు సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ), హైదరాబాద్ సర్కిల్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం సింగిరెడ్డి పల్లి పంచాయతీ దేవనగరం--పాండురంగాపురం గ్రామ పరిధిలో ఉన్న ప్రాగైతిహాసిక మెగాలిథిక్ స్థలంలో మంగళవారం తవ్వకాలు ప్రారంభమయ్యాయి (18లీ4’48” ఉత్తర అక్షాంశం, 80లీ41’52” తూర్పు రేఖాంశం). ఈ తవ్వకాలను పురావస్తు సర్వే ఆఫ్ ఇండియా, హైదరాబాద్ సర్కిల్ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్ డా. నిఖిల్ దాస్ ఎన్. అధికారికంగా ప్రారంభించారు. ఈ తవ్వకాల ప్రారంభం, ప్రాంతంలోని ప్రాచీన సాంస్కృతిక వారసత్వాన్ని శాస్త్రీయంగా తవ్వి, లిఖితపూర్వకంగా నమోదు చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుంది. ఈ ప్రారంభ కార్యక్రమంలో అసిస్టెంట్ ఆర్కియాలజిస్ట్ డా. సాయి కృష్ణ ఈ., కన్జర్వేషన్ అసిస్టెంట్ మల్లేశం మడపల్లి, మార్క్స్మాన్ పండు యాదవ్, నిఖిల్ ప్రియదర్శి (రిసెర్చ్ స్కాలర్)తో పాటు ఏఎస్ఐ సిబ్బంది ఇబ్రహీం షరీఫ్, మనోహర్ సైనీ, ఆదర్శ్ ప్రతాప్, సచిన్ బోరా తదితరులు పాల్గొన్నారు. ఉపరితలంపై కనిపించే మెగాలిథిక్ సమాధి నిర్మాణాల ఆధారాలతో ముఖ్యమైన ప్రాగైతిహాసిక మెగాలిథిక్ స్థలంగా గుర్తించబడింది. ప్రస్తుతం కొనసాగుతున్న తవ్వకాల ద్వారా ఈ స్థలానికి సంబంధించిన ఇనుపయుగ--మెగాలిథిక్ సంస్కృతుల పురావస్తు ఆధారాల స్వరూపాన్ని అవగాహన చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అలాగే ఈ స్థల కాలక్రమాన్ని నిర్ధారించడం, ఈ ప్రాంతంలోనూ, ద్వీపకల్ప భారతదేశంలోనూ ఉన్న సమకాలీన సమాధి స్థలాలతో దీని సంబంధాన్ని తెలుసుకోవడం, ఈ ప్రాంతానికి చెందిన ప్రజల సామాజిక--ఆర్థిక మరియు పర్యావరణ పరిస్థితులను అధ్యయనం చేయడం, సాధ్యమైనంత వరకు ఈ స్మారకాలను నిర్మించిన ప్రజల నివాస ప్రాంతాలను గుర్తించడం కూడా ఈ తవ్వకాల లక్ష్యాలలో భాగంగా ఉన్నాయి.

# విజేతలకు బహుమతులు ప్రధానం

**మహా, దుమ్ముగూడెం:** పర్ణశాల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సీతానగరం గ్రామంలో మంగళవారం నిర్వహించిన ముగ్గుల పోటీలు కోలాహలంగా ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగాయి. గ్రామపంచాయతీ గ్రామాలకు చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ముగ్గులు వేశారు. ఇదే సందర్భంలో దాతలు, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్, క్రికెట్ పోటీలలో సీతానగరం టీం విజేతగా నిలవగా, వాలీబాల్ లో పెద్ద బండి రేవు,ద్వితీయ బహుమతిని, గోవిందాపురం టీం తృతీయ బహుమతులను గెలుచుకున్నాయి. ముగ్గుల పోటీలలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో గ్రామపంచాయతీకి చెందిన మహిళలు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవం లో పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ వాగే. ఖాదర్ బాబు మాజీ సర్పంచ్ కొమరం దామోదర్ రావు లు మాట్లాడుతూ.. కృషి పట్టుదల ఉంటే యువత అన్ని రంగాలలో రాణించవచ్చని అన్నారు. ఉప సర్పంచ్ వాగే శ్రీధర్, కార్యదర్శి శ్రీనివాసరావు ,వార్డు సభ్యులు సిహెచ్ మిత్ర, పూ నెం. కవిత,, మట్ట సమ్మక్క, కుర్సం. ముత్యాలక్క, సకినం సతీష్, కాంగ్రెస్ పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ తెల్లం నరేష్ దొర, దాతలు పూనెం నాగేశ్వరరావు ఎండి సంసుద్దీన్, నరెడ్ల సత్యవతి, మాజీ ఉపసర్పంచ్ సోయం. నరసింహారావు, సోయం. లక్ష్మీనర్సు, చింతం సర్వేశ్వరరావు అప్పన సుధాకర్, గోసంగి.కిరణ్ పాల్గొనగా రిపరీలుగా పి ఈ టి కుంజా వెంకట్, మిడియం రాజేష్, కొమరం శివ,న్యాయ నిర్ణయితలుగా కుదునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయుల శివ వ్యవహరించారు.





# హరివిల్లు నేల వాలిన వేళ

## నర్సాపురంలో ఘనంగా సంక్రాంతి సంబురాలు

## విజేతలకు బహుమతులు అందజేసిన సీఐ శ్రీలక్ష్మి

**జూలూరుపాడు, మహా:** అవనిలోని హరివిల్లు రంగులు నేల జారినట్లుగా ఆకాశంలోని నక్షత్రాలన్నీ వనితల చేతి నుండి భువిపై దిగినట్లుగా అందమైన హరివిల్లులు ఆవిష్క రించారు. అతివల చేతినుంచి జాలువారిన రంగవల్లులు సూపరులను కనువిందు చేశాయి. మంగళవారం మండల పరిధిలోని పడమట నర్సాపురం గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ఆవరణంలో గ్రామపంచాయతీ నూతన పాలకమండలి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి, మండల వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు తో కలసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ పోటీలలో 50 మంది పోటీదారులు పాల్గొన్నారు. మొత్తం ఐదు బహుమతులను ప్రకటించగా, మొదటి బహుమతి బూరుగు పద్మ, రెండవ బహుమతి పోతిని మమత, మూడవ బహుమతి బూరం విజయశాంతి, నాలుగవ బహుమతి ఉగ్గం చందన ప్రియ, ఐదవ బహుమతి పాపిని నాగమణి లు దక్కించుకున్నారు. వీరికి సీఐ శ్రీలక్ష్మి, డాక్టర్ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు బహుమతులను ప్రధానం చేశారు. పోటీలో పాల్గొన్న అందరికీ కన్సోలేషన్ బహుమతులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ శ్రీలక్ష్మి మాట్లాడుతూ గ్రామ పెద్దలకు, గ్రామస్తులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పోటీలో గెలుపు వాటములు సహజమని, పోటీలో పాల్గొన్న అందరూ విజేత లేనని తెలిపారు. అందరూ చాలా చక్కగా రంగవల్లులను తీర్చిదిద్దారని వారి నైపుణ్యాన్ని కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అదే విధంగా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలని కోరారు. పురుషులు వాహనాలపై బయటికి వెళ్లేప్పుడు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించాలని మహిళలు సూచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామాలయం



చైర్మన్ లేళ్ళ అప్పిరెడ్డి, గ్రామ పెద్దలు చెరుకుమల్ల రుక్కయ్య, సంఘం చిన్న రాజు, బి హారిక, కత్రం మోహనరావు, తెల్లబోయిన మల్లికార్జున రావు, వెలగా తిరుపతిరావు, పుప్పాల శ్రీనివాసరావు, లేళ్ళ రామిరెడ్డి, గూడూరు గూడూరి శివరామయ్య, ఆళ్ల శ్రీనివాసరావు, నవీన్ రెడ్డి, గోపాలరెడ్డి, తెల్లం నరసింహారావు, గోసు రామారావు, హరీష్ తోపాటు, వార్డు సభ్యులు, గ్రామస్తులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# మళ్లీ బీఆర్ఎస్‌కు వాత తప్పదు

**భద్రాద్రి బ్యూరో, అశ్వారావుపేట, సత్తుపల్లి, మహా:** అసెంబ్లీ, పార్లమెంట్, పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే కర్రుకాల్చి వాత పెట్టినా గత పాలకులకు ఇంకా జ్ఞానం లేదని ఒళ్లంతా విషం నింపుకొని రోడ్ల మీద కారుకూతలు కూస్తున్న ఆనాటి 'ప్రభువుల'కు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నాలుగోసారి వాత తప్పదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అశ్వారావుపేటలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ మద్దతుదారులైన 60 మంది సర్పంచుల సన్మాన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పదేళ్ల పాలనలో పేదవాడికి ఇల్లు కట్టించాలనే జ్ఞానం కూడా లేని అప్పటి పాలకులు ఇప్పుడు అధికారం పోయిందన్న అక్కసుతో సోల్లు వాగుడు వాగుతున్నారని మండిపడ్డారు. పదేళ్లలో నియోజకవర్గానికి కనీసం 10 ఇళ్లు కూడా ఇవ్వని వారు ఇప్పుడు తమ ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అని ఎద్దేవా చేశారు. ఇప్పటికే మూడుసార్లు చెంప చెళ్లుమనిపించిన ప్రజలు, మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే తీర్పును పునరావృతం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. అశ్వారావుపేట గిరిజన ప్రాంతంపై ప్రత్యేక శ్రద్ధతో తమ ప్రభుత్వం ఇక్కడకు 4,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించిందని, ఇది గిరిజన ప్రాంత అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే మేడారం జాతరను 200 ఏళ్ల వరకు చెక్కుచెదరని రీతిలో అద్భుతమైన రాతి కట్టడాలతో పునరుద్ధరిస్తున్నట్లు వెల్లడించారు. ఇదే క్రమంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రజలను ఎక్కడా ఇబ్బంది పెట్టకుండా, గ్రామాల్లో నిస్వార్థంగా సేవ చేస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని సర్పంచులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు,డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న తదితరులు పాల్గొని ప్రసంగించారు.






### ట్రాఫిక్ నియమాలు పాటించండి

# సురక్షితంగా ప్రయాణించండి

**రోడ్డు భద్రత మహోత్సవాలలో జూలూరుపాడు సిఐ శ్రీలక్ష్మి**

**జూలూరుపాడు, మహా:** వాహనదారులంతా ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, సురక్షితంగా ప్రయాణం చేయాలని జూలూరుపాడు సిఐ శ్రీలక్ష్మి కోరారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశానుసారం మంగళవారం మండల పరిధిలోని పడమట నర్సాపురం గ్రామంలో గ్రామపంచాయతీ నూతన పాలక మండలి సభ్యులు, గ్రామస్తులు, మహిళలతో కలసి రోడ్డు భద్రత మహోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, హెల్మెట్, సీట్ బెల్ట్, ఉపయోగించే విధానాలు వాటి వలన కలిగే లాభాల గురించి వివరించారు. ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, యాక్సిడెంట్ బారిన పడకుండా క్షేమంగా, సురక్షితంగా ఉండాలని కోరారు. గ్రామస్తులందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు చెరుకుమల్ల రుక్కయ్య, లేళ్ళ అప్పిరెడ్డి, సంఘం చిన్న రాజు, గూడూరి శివరామయ్య తోపాటు, గ్రామస్తులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

